విశాలాంధ్ర

క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శమని ఫోకస్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగం ఫ్రాంక్లిన్ అన్నారు. మంగళవారం పుల్లల చెరువులో పాస్టర్స్ ఫెయిత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జనన సందేశాన్ని అందజేశారు. పాస్టర్లకు వస్త్రాలు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ ఎల్. రాములు, సర్పంచ్ ఓబులేసు, మండలంలోని పాస్టర్లు, అసోసియేషన్ సభ్యులు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

మోజెస్ కుటుంబానికి రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

- దీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు

విశాలాంధ్ర-ఒంగోలు : యర్రగొండపాలెంలో దళిత యువకుడు నాగిపోగు మోజెస్ ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహిస్తూ మోజెస్ కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. యర్రగొండ పాలెం పోలీస్ స్టేషన్‌లో చిత్రహింసలకు గురై పెట్రోల్ పోసుకుని బలవర్మణానికి కారణమైన ఎస్సై రాజేష్, సీఐ మారుతి కృష్ణలపై ఎస్సీ, ఎస్టీ అట్రసిటీ కేసు నమోదు చేయాలన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వంలో దళితులపై దాష్టీకాలు పెరిగిపోయాయన్నారు. దళిత మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే మంత్రి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పరిస్థితి ఇలా వుంటే మిగిలిన రాష్ట్రంలో దళితుల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మోజెస్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

వాసన్నకి జన్మదిన శుభాకాంక్షలు గుంటక

విశాలాంధ్ర-వెలిగండ్ల : మాజీ మంత్రివర్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రకాశం జిల్లా జెడ్పీటీసీ సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జెడ్పీటీసీ గుంటక తిరపతి రెడ్డి ఆయనకి శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట మాజీ జెడ్పీటీసీ రామన్న తిరుపతిరెడ్డి పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు కంచర్లపల్లి విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-కనిగిరి : జాతీయస్థాయి కోకో పోటీలకు కనిగిరి మండలం కంచర్ల వారి పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ముగ్గురు ఎంపికైనారు. ఎంపికైన క్రీడాకారులు 13 నుంచి 17 వరకు కర్ణాటకలోని తిరుత్తూరులో జరిగే 33వ జాతీయస్థాయి ఖోఖో పోటీలలో ఆంధ్రప్రదేశ్ బాలుర జట్టులో తరపున ఆడనున్నారు. ఎంపికైన క్రీడాకారులు టీ.మనోజ్ కుమార్ రెడ్డి, ఏ.నవనీత్ కుమార్‌రెడ్డి, బి. కళ్యాణీలకు ప్రధాన ఉపాధ్యాయులు సి.విజయభాస్కర్‌రెడ్డి, పిడి బి.కాశి విశ్వనాథ్‌రెడ్డి, రాష్ట్ర ఖో-ఖో సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.సీతారామిరెడ్డి, అధ్యక్షులు కే.భాస్కర్‌రావు, జిల్లా ఖో-ఖో సంఘం ట్రెజరర్ కే. హనుమంతరావు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది క్రీడాకారులను అభినందించారు.

ఆడదాం ఆంధ్ర విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఆడుదాం ఆంధ్ర ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర వాలంటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో గ్రామస్థాయికి తీసుకెళ్లి యువత ఆటలలో పాల్గొనేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

బాలినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్, వైస్ చైర్మన్ పులి శాంతి

విశాలాంధ్ర-కనిగిరి : మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులురెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం ఒంగోలులోని అయన నివాస గృహంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఓఘ్ చైర్మన్ పులి శాంతి, ఎస్వీఎస్ గోవర్ధన్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం ప్రజల ఆశా కిరణం ఒంగోలు ముద్దుబిడ్డగా పేరుపొంది నిజాయితీగా సుపరిపాలన అందించడంలో ఇతర రాజకీయ నాయకులకు ఆదర్శవంతంగా నిలిచారన్నారు.ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన కష్టంగా భావించి సమస్యలను పరిష్కరించే వ్యక్తిగా బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు.

14న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-తర్లుపాడు : ఈ నెల 14వ తేదీనఅనగా గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ సూ రెడ్డి భూలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో ఎస్ నరసింహులు పాత్రికేయులకు తెలిపారు. ఎంపీడీవో ఎస్ నరసింహులు పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు,జడ్పిటిసి, కోఆప్షన్స్ సభ్యులు, కార్యదర్శులు, సంబంధితఅధికారులందరు హాజరు కావాలన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలంటూ ఏఐటీయూసీ, సీఐటీయూ సంయుక్త ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక అర్బన్ ఐసిడిఎస్ కార్యాలయం నుండి ఆ యూనియన్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ర్యాలీగా బయలుదేరి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు షేక్ ఖాసిం మాట్లాడుతూ అంగన్వాడీల వేతనం 11,500 నుండి 26000లకు పెంచాలని వారికి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు బాల నాగయ్య మాట్లాడుతూ అంగన్వాడీలకు పిఎఫ్, ఈఎస్ఐ అమలు పరచాలని అలాగే ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో, సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద తమ డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని సమస్యల పరిష్కరించకుంటే నిరవధికంగా సమ్మెను కొనసాగిస్తామని పలు డిమాండ్లతో కూడిన నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తరపున వేలూరి వెంకటరెడ్డి, దుప్పట్ల కాశయ్య, రేణుక, వెంకటరత్నం సీఐటీయూ తరఫున రూబెన్, లక్ష్మీదేవి లతో పాటు తదితర అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' ఆటలపోటీలు

- జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆడుదాం ఆంధ్రా' ఆటలపోటీలు పండుగ వాతావరణంలో అట్ట హాసంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవా లని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ పోటీల నిర్వహణకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆడు దాం ఆంధ్రా'కు సంబంధించి జిల్లాలోని ప్రతి సచివాలయ పరిధిలోని అన్ని క్రీడ లకు సంబంధించి పురుషులు, మహిళా టీములను పూర్తి స్థాయిలో ఏర్పాటయ్యేలా చూడాలని ఎం.పి.డి.ఓ.లను ఆదేశించారు. ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వమిత్వ సర్వేలో ఉన్న గ్రామాలను విస్తరణ అధికారులు ప్రతి రోజూ ఒక గ్రామాన్ని సందర్శించాలని ఆయన చెప్పారు. కచ్చితత్వంతో ఈ సర్వే జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. స్వమిత్వ సర్వే గురించి గ్రామా లలో అవగాహనా కార్యక్రమాలను ఇచ్చిన షెడ్యూలు ప్రకారం నిర్వహించాలన్నారు. జగనన్న స్వచ్ఛసంకల్పంలో గ్రామాలలో డ్రైవేజీ క్లీనింగ్, రోడ్ల వెంట చెత్తకుప్పలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. పారిశుధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన చెప్పారు. ఎస్.డబ్ల్యు.పి.సి. కేంద్రాల నిర్వహణ మెరుగు పడాలన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీలలో ఇంకుడు గుంతల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన చెప్పారు. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించి ఎం.పి.డి.ఓ.లందరూ ఏరియా ఆఫీసర్స్ ఫీల్డ్ విజిట్ యాప్లో ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖలు సమన్వయం చేసుకుని నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ పి.త ఓ. జాలిరెడ్డి, డి.పి.ఓ. నారాయణరెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, హౌసింగ్ పి.డి. పేరయ్య, డ్వామా పి.డి. శ్రీనారెడ్డి, సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ, బి.సి. సంక్షేమ అధికారి అంజల, తదితర అధికారులు పాల్గొన్నారు.

పలు శివాలయాలను ప్రారంభించిన మద్దిశెట్టి

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలో కురిసేడు 2 పొట్లపాడు కల్లూరు గ్రామాలలో నూతనంగా నిర్మించిన శశివాలయాలను రైతు భరోసా కేంద్రాలను విలేజ్ క్లినిక్లను మంగళవారము నియోజకవర్గ ఎమ్మెల్యే మద్ది చెట్టి వేణుగోపాల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కురిచేడు ఎస్ఎస్వీ కాలనీలో ఉన్న కురిచేడు రెండు సచివాల యాలను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా వైసీపీ పార్టీ ఏర్పాటు చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్రామా లలో సచివాలయ సంస్థలు ఏర్పాటు చేసి అదే విధంగా రైతు భరోసా కేంద్రాలు విలేజ్ క్లినిక్లులు ఏర్పాటు చేసి ప్రజలకు అత్యవసర సేవలు అందిస్తున్న ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ప్రజలు పనుల నిమిత్తం ఆఫీసుల చుట్టూ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగకుండా ఉండేందుకు ఇలాంటి ప్రయత్నం చేశారని అన్నారు. అలాగే ప్రతి కుటుంబానికి ప్రభు త్వం నుండి ఆసరా కింద కొంత నగదు రూపేనా అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వం దేనినన్నారు. అలాగే త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నిక లలో వైసీపీ పార్టీకి ఓట్లు వేసి మళ్లీ రాష్ట్రంలో జగన్ ముఖ్యమంత్రి అయ్యేలాగా చూడాలని అన్నారు. మండలంలోని పొట్లపాడు గ్రామంలో వైసీపీ కార్యకర్త సమిడిశెట్టి శ్రీను వినాయక చవితి నిమజ్జన కార్యక్రమంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఐదు లక్షల రూపాయలు చెక్కును వారి కుటుంబ సభ్యులకు మద్దిశెట్టి వేణుగోపాల్ అందజేశారు. ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ బెల్లం చంద్ర శేఖర్ వేమ ఆంజనే యులు మాజీ ఎంపీపీ మీరు సుబ్బారెడ్డి సీనియర్ పార్టీ నాయకులు మెరువ పిచ్చిరెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ అధ్యక్షులు షేక్ సైదా ఎన్నా బత్తుల సుబ్బయ్య కాసు భాస్కర్ రెడ్డి కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాసిం పాల్గొన్నారు.

షెడ్యూలు కులాల వారికి మెరుగైన జీవనోపాధి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : షెడ్యూలు కులాల వారికి మెరుగైన జీవనోపాధి కల్పించ దానికి రాష్ట్ర ప్రభు త్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. భారీ సబ్సిడీతో సఫాయి కర్మచారీలకు మురుగుశుద్ధి వాహనములు సమకూర్చడమే దీనికి నిదర్శ నమని అన్నారు. ప్రకాశం జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఎనిమిది వాహనాలను మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిర ప్రాంగణంలో లబ్దిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ మున్సిపల్ ప్రాంతాలలో సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేయడానికి మూడు వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఎనిమిది వాహనాలలో మార్కాపురానికి మూడు, చీమకుర్తి, కనిగిరి, గిద్దలూరు, దర్శి, ఒంగోలుకు ఒకటి చొప్పున కేటాయించారు. ఒక్కో వాహనం ఖరీదు రూ.31,67,326లు కాగా, ఇందులో రూ.15,06, 380లను రాయితీగా ఇస్తున్నట్లు తెలిపారు. మరో రూ.16,60, 946లను ఎస్.ఎస్ .కె.ఎఫ్. డి.సి. రుణంగా మంజూరు చేశామన్నారు. ఒక్కో వాహనం ద్వారా ఐదుగురికి ఉపాధి కలుగుతుందని చెప్పారు. పారిశుధ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అదేవిధంగా ఈ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ఈ వాహనాలను అందించడం ద్వారా యాంత్రీకరణపై కూడా దృష్టి పెట్టిందన్నారు. త్వరలోనే మరిన్ని వాహనాలు వచ్చేలా చూస్తామని తెలిపారు. మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకా రావు, ఎస్.సి. కార్పొరేషన్ డైరెక్టర్ లింగం గుంట్ల రవిబాబు, జిల్లా ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. అర్జున్ నాయక్, డి.ఆర్.డి.ఏ.. మెప్మా పి.డి. రవికుమార్, ఒంగోలు మున్సి పల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగులపై కక్ష కట్టిన జగన్

స్వామి ధ్వజం

విశాలాంధ్ర-సింగరాయకొండ : వైసిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు హామీలిచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయలేక వారిపై జగన్ రెడ్డి కక్ష కట్టారని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి విమర్శించారు. సోమవారం మండలంలోని మూలగుంటపాడులో బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ ను రద్దు చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు జిపిఎస్ విధానాన్ని తీసుకొచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డి ఎలను పెండింగ్లో ఉంచి ఉద్యోగులను మానసిక క్షోభను గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం వైసీపీదని మండిపడ్డారు. ప్రభుత్వ ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన నికృష్ట చరిత్ర అధికార పార్టీదని స్వామి ధ్వజమెత్తారు. సరెండర్ లీవ్ కు సైతం మంగళం పాడారని ఏద్దేవా చేశారు. ఉద్యోగులకు 27% ఐ.ఆర్, 23% ఫిట్మెంట్ ఇచ్చి రివర్స్ పిఆర్సి ఇచ్చిన ఘనపాటి ప్రభుత్వం జగన్ రెడ్డి దన్నారు. గత ఏడు నెలల నుంచి కాంట్రిబ్యూషన్‌కు ప్రభుత్వం వాటా చెల్లించ లేదన్నారు. ప్రతి ఏటా మెగా డీఎస్సీని నిర్వహిస్తానని హామీ ఇచ్చి అధికారంలో వచ్చిన తర్వాత చేతులెత్తేసిన చేతకాని ప్రభుత్వమని స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రెండున్నర లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క నోటిఫికేషన్ కూడా వేయకుండా నిరుద్యోగులను నిండా ముంచారని విమర్శించారు. అంగన్వాడి, ఆశా కార్యకర్తలకు తెల్ల కార్డును రద్దు చేశారన్నారు..ఈ ప్రభుత్వం ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, అంగన్వాడీలు, ఆశాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నాలుగు నెలల లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే ఉద్యోగుల కష్టాలను తొలగిస్తామని స్వామి హామీ ఇచ్చారు. అనంతరం బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర భవిష్యత్తు కొరకు రాబోయే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, నేతలు చీమకుర్తి కృష్ణ, షేక్ సంధానీ భాష, సన్నిబోయిన శ్రీనివాసులు, కూనపరెడ్డి సుబ్బారావు, గాంధీ చౌదరి, రామారావు, పులి ప్రసాద్, గుదే వెంకటేశ్వర్లు, యసాని, సనావుల్లా, మోటుపల్లి వెంకటేశ్వర్లు, సన్నీ బోయిన శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మల్లికార్జున, అంబటి శ్రీను, తుమ్మ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కేసరి రమణారెడ్డిని పరామర్శ

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని రాళ్లపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో సొద్ద కంకులమిల్లర్ వేస్తుండగా ప్రమాదవశాస్తూ చేయబడి గాయాలు పాలవడం జరిగింది. విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌ఛార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బాధితుడి స్వగ్రామానికి వెళ్లి పరామర్శించారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గౌదకట్ల హరికృష్ణ, నియో జకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గౌదకట్ల మాలకొండయ్య, మండల అధ్యక్షులుముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన వెంకటయ్య, వెన్న రమణారెడ్డి, బొబ్బ భూపాల్‌రెడ్డి, చందా బాలకాశి రెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి, కీసర రమణారెడ్డి తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-పీసీపల్లి : ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడిపితే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని స్థానిక ఎస్సై జి కోటయ్య అన్నారు గ్రామాల సందర్భంగా మంగళవారం మురుగమ్మి వాకం వారి పల్లి గ్రామాలలో పర్యటించి ప్రజలకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఎస్సై కోటయ్య మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులు చరవాణి ద్వారా ఫోన్ చేసి మీ వ్యక్తిగత సమాచారాన్ని బ్యాంకు ఖాతా వివరాలను అడిగినట్లయితే ఎట్టి పరిస్థితుల్లో తెలియజేయవద్దని వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. మీరు ప్రయాణిస్తున్న రహదారులో రోడ్డు ప్రమాదాలు జరిగితే వెంటనే డయల్ 100 కు లేదా దగ్గర్లో ఉన్న పోలీసులకు ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు.

గృహాల వద్దకే గర్భిణీలకు పరీక్షలు నిర్వహించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఆషా కార్యకర్తలు గర్భవతుల గృహాల వద్దకే వెళ్లి ఆరోగ్య సేవలు అందించాలని వైద్యాధికారి సిహెచ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం గర్భవతుల ఆరోగ్యంపై ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గర్భవతుల ఇంటి వద్దకే వెళ్లి వారి వివరాలు నమోదు చేయాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి గర్భవతికి ఎంసీపీ కార్డు ఇచ్చి అన్ని రకాల రక్త పరీక్షలు, యూరిన్ టెస్ట్, హెపటైటిస్ బి, షుగర్, పలు రకాల పరీక్షలు నిర్వహించాలన్నారు. అనంతరం ఆశాలకు శారీలు, ఏఎన్ఎంలకు రికార్డు రిజిస్టర్లు అందించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ వెంకటరావు, హెచ్ ఈ కే ఏ రాజు, హెల్త్ సూపర్వైజర్ కే నాగేశ్వరరావు, ఏ అంజమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

మోజెష్ మృతి బాధాకరం

పూర్తిస్థాయి విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు మోజేష్ మృతి చెందటం బాధాకరమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనను సీరియస్‌గా తీసుకున్న మంత్రి సురేష్ సంఘ టన జరిగిన రోజే పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి దీని పై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఆయన కోరారు. మోజెష్‌కు మెరుగైన వైద్యం అందించాలని, పూర్తిగా కోలుకునే వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. ఇటువంటి సంఘటనలో ఎవరు దోషులుగా తేలినా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. వైద్యశాలలో ఉన్న మోజెష్ తల్లిదండ్రులతో మంత్రి ఫోన్లో మాట్లాడి బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. కోలుకుంటున్నాడని భావించిన మోజెస్ ఇంతలోనే మరణించాడన్న వార్త తెలుసుకున్న మంత్రి దిగ్భ్రాంతి చెంది మృతునికి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదు కుంటుందని, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో కటికి రమణయ్య (54) అనే రైతు అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకునే మృతి చెందాడు.గత కొన్ని ఏళ్లుగా రైతు రమ ణయ్య సొంత భూమి 1- 50 సెంట్లు మరో మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని వరి, మిర్చిపంట నాటినాడు. ఈ మధ్య కురిసిన మిచాంగ్ తుపాను వల్ల అకాల వర్షం, ఈదురు గాలులతో వరి పంట పడిపోయి నష్ట పోయాడు. దీనితో పెట్టుబడి కూడా రాదని మనస్తాపం చెంది అప్పులు బాధతో పురుగుల మందు తాగి మృతి చెందాడు. విషయం తెలిసిన బంధువులు పోలీస్ స్టేషన్‌కు విషయం తెలపడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బాలినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కదిరి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులురెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం ఒంగోలులోని అయన నివాస గృహంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు కదిరి బాబు రావు కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి బాలినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అమెరికా ఆప్టా వ్యవస్థాపక అధ్యక్షులు చందు శ్రీనివాస్ ఉన్నారు.

విద్యార్థులకు టెన్త్ స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-మద్దిపాడు : మండలంలోని కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలోని టెన్త్ విద్యార్థులకు బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఏటా టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ నో బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బరాయుడు టెస్ట్ వార అందజేస్తున్నారని తెలిపారు. వారికి ధన్యవాదాలు తెలుపుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని బాగా చదివి అధిక మార్పులు సాధించి గుర్తింపు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.మంగళవారం ఒంగో లులోని పురపాలక శాఖ కార్యాలయంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మర్యాద పూర్వకంగా కలిశారు. కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధి చేయుటకు పలు విషయాలును చర్చించారు. కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన పనులకు గాను కాంట్రాక్టర్లకు పాత బిల్లులను సకాలంలో చెల్లించేందుకు సహకరించాలని, లక్షలు పెట్టి ప్రభుత్వం చేపట్టిన పనులు చేయడం జరిగిందన్నారు.

విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా బాగా రాణించాలని డాక్టర్ కే జాను బాబు తెలియజేశారు. మంగళవారం మండల కేంద్రమైన దోర్నాలోని ట్రైబల్ స్కూల్లో డాక్టర్ జె.జాన్ బాబు 14 వ తేదీన యర్రగొండపాలెంలో రాష్ట్రస్థాయి టోర్నీమెంట్‌కి మన ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నందు టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా జె జాన్‌బాబు ఏవిమ్ ట్రస్ట్ మిషన్ చైర్మన్ స్పాన్సర్ చేశారు. ప్రిన్సిపల్ యస్. నాగ శేషారావు, టీచర్స్ పాల్గొని డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వికజిత్ భారత్ సంకల్ప యాత్ర

విశాలాంధ్ర-ఒంగోలు : వికజిత్ భారత్ సంకల్ప యాత్రను ఒంగోలు మండలంలోని గుండాయ పాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బీజేపీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ శ్రీ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమం, యువత. మహిళా. రైతు సంక్షేమం కోరుచు దాదాపు దేశవ్యాప్తంగా 17 రకాల పథకాలు అమలు చేస్తున్నారని, ఈ పథకాలు అన్నింటి పైనా మోడీ ఫోటో ఉండాలని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆవిధంగా చేయకపోవ టాన్ని ఖండించారు. ఈ కార్యక్రమములో బీజేపీ ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సిగ్గెమ్ శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాటా రాధాకృష్ణ మూర్తి, అర్బైజన్ జిల్లా కన్వీనర్ తిరుమల, మూడవ మండల ప్రధాన కార్యదర్శి శ్రీ మిరియం శ్రీనివాసరావు యాదవ్, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VIITH ADDITIONAL DISTRICT JUDGE COURT : : ONGOLE

EP No. 307 / 2022
IN
ARBITRATION CASE NO : 142 / 2021

Between:-
M/s. Shriram City Union Finance Ltd., Sullurpeta
Rep.by its G.P.A. Holder **A. Ramana Reddy,**
S/o. Late Lakshmi Reddy, aged about 53 years,
R/o.Nellore. D.Hr./Claimant

Vs

Gattu Mallikarjuna & 2 Others .... J.Drs./Respondents

వేలం ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టు నందు **తేది. 28-12-2023**న ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు నందు వేలం వేయబడును. కావున స్థిరాస్థిని వేలంలో పాల్గొని పాడదలచినవారు పై కోర్టు నందు ది. **28-12-2023**న హాజరై వేలం పాడుకొనవచ్చును.

స్థిరాస్థి షెడ్యూలు : Prakasam District, Ongole Sub-District, Maddipadu Mandal, Doddavaripadu Grama Panchayat and village accounts, Plot bearing No.89, an extent of **200 sq. yards in Sy Nos. 42/3(p), 68/1(p), 70/4, 72/1,2,73(P), 74,75(P), 76/1(P), 2(P), 79(P), 81/4 5(P),6(P), 8(P) and 10(P)** layout approved by the Director of Town and Country planning, Government of A.P., through Technical Layout pattern **in T L P No.19/2010/G Vide Lr D Dis No.6553/2009/G dt. 10-06-2010** for development of **Ac. 18-41 cents** out of a total extent of **Ac.27-23 1/2 cents, Plot No.89** extent **200 s q yards** Vacant site. **East :** 40 ft wide road, **West :** Plot No.93, **North :** Plot No.88, **South :** Plot No.90

DHR VALUE : 15,00,000/-
AMINA VALUE: 15,00,000/-
HEARING DATE : 28-12-2023

పసుమర్తి శ్రీధర్, అడ్వకేట్, ఒంగోలు.

ముత్తుముల సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలో బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో పట్టణానికి చెందిన పసుపులేటి నడిపి ఖాదర్ వలి, పసుపులేటి వలి, తోట మాలకొండయ్యలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

స్వామియే... శరణం అయ్యప్ప

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం పంచాయతీ నందు ఆదివారం రాత్రి ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి ఆధ్వర్యంలో వారి స్వగృహం నందు తన సొంత ఖర్చులతో అయ్యప్ప స్వామి అరటి బోదెలతో నిర్మించిన మండపాలలో అయ్యప్ప స్వామి, విఘ్నేశ్వరుడు, సుబ్రహ్మణ్యేశ్వరుడులను ఉంచి భక్తిశ్రద్ధలతో పూజలు మరియు అభిషేకాలు నిర్వహించి మాలదారుల భక్తి గీతాలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. అనంతరం అయ్యప్ప మాలదారులకు మరియు గ్రామ ప్రజలకు ఎంపీటీసీ నారాయణస్వామి బిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం నారాయణస్వామి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదంలు స్వీకరించారు.

ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-నాగులప్పలపాడు : మండలంలోని మద్దిరాల పాడు గ్రామంలో పశుసంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 5 పశువులకు కృత్రిమ గర్భధారణ పరీక్ష, 5 సూడు పరీక్ష, 25 గొంతు వాపు టీకాలు వేశామని పశు వైద్య అధికారి డాక్టర్ అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా మేలైన పశు యాజమాన్యం, పశు బీమా పథకం, పశుగ్రాస విత్తనాలు, దూడల పెంపకం గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక సహాయకురాలు దివ్యవాణి, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి ప్రేమ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన శీలం రాము

విశాలాంధ్ర-సింగరాయకొండ : కొండపి నూతన ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన మంత్రి వర్యులు ఆదిమూలపు సురేష్ ఒంగోలులోని క్యాంప్ ఆఫీస్‌లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ భక్తుల అశోక్ కుమార్ రెడ్డి యువజన నాయకులు శీలం రాము మాజీ సర్పంచ్ చుక్క కిరణ్ కుమార్ హనుమంతరావు సుదర్శి వెంకట్రావు వెంకన్న షేక్ మస్తాన్ అల్లా బక్షు శీలం ప్రభాకర్ శీలం ప్రవీణ్ పాకల గ్రామ కాపు గొల్లపోతు సురేష్ ఉమా ప్రళయ కావేరి శివ ప్రళయ కావేరి రోశయ్య వాయిల రాముడు షేక్ కరీం మున్నా పాలూరి శ్రీనివాసరెడ్డి చిన్న కత్తుల వెంకటేష్ అన్నవరపు నాగరాజు కలిసి మంత్రి సురేష్ కి శాలువా వేసి శుభాకాంక్షలు తెలిపారు.

బాలినేనికి శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటీసీ దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మాజీ మంత్రివర్యులు ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా మంగళవారం ఒంగోలు పట్టణంలోని వారి స్వగృహం నందు పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వై.యం. ప్రసాద్ రెడ్డి (బన్నీ), హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ మరియు దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ పాల్గొని బాలినేని శ్రీనివాసులురెడ్డి కి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

15న సాధారణ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఈనెల 15వ తేదీ ఉదయం 11 గంటలకు మండల ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు స్థానిక ఎంపీడీవో కే.లలిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పూర్తి నివేదికలతో సకాలంలో హాజరుకావాలని వారు కోరారు.

ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలో ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ పంచాయితీ సెక్రటర్లకు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ కొండ బత్తిన మాధవరావుజడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు మండల పార్టీ అధ్యక్షులు పల్లపోలు బాల కోటి రెడ్డి జె సిస్ కన్వీనర్ పిల్లి తిరుపతి రెడ్డి ఎంపీడీవో కల్పన సిరిగిరి గోపాల్ రెడ్డి పల్లపోతు రమేష్ అగ్రహారం సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్ పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే సిట్టింగుల మార్పు

- బీసీలపై జగన్ రెడ్డి కపట ప్రేమ
- టీడీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ

విశాలాంధ్ర-ఒంగోలు : జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని అందుకే అభ్యర్థులను మారుస్తున్నారని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పత్రికా ప్రకటన ద్వారా విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న వైసీపీ ప్రకటించిన 11 మంది ఇంచార్జుల్లో ఒక్కరూ కూడా గెలిచే పరిస్థితి లేదని, ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి నాయకులను మార్చినంత మాత్రాన జగన్ రెడ్డి తలరాత మారదు అని అన్నారు. వైఎస్సార్‌సీపీ 11 మంది ఇంచార్జుల్లో ముగ్గురు మంత్రులు ఉన్నారని, స్థానికంగా వారిపైన వ్యతిరేఖత, అవినీతి ఆరోపణలు, ప్రజలతో సత్ సంబంధాలు లేకపోవడమే ఇందుకు కారణమని, ప్రజలను మరోసారి మోసం చేసేందుకు వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జుల మార్పుల పేరుతో కొత్త నాటకం ఆడుతోందని తెలిపారు. దగాకోరు జగన్ రెడ్డి పాపం పండిందని జగన్ రెడ్డి అవినీతి, అక్రమాలు పైన ఇప్పటికే ప్రజలు పీకలు దాకా కోపంతో ఉన్నారని అన్నారు.జగన్ రెడ్డి ఇంచార్జులను మారుస్తున్నారు కానీ ఏపీ ప్రజలు ఏకంగా జగన్ రెడ్డినే మార్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఇప్పటి వరకు వైసీపీ నాయకులు చేసినదంతా ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను దోచుకోవడం, వారిని భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేయడం జరిగిందని, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నాటకాలు ఆడటం తప్పా ఈ వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేసినది ఏమిలేదని అంతా శూన్యమే అని అన్నారు. మంగళగిరిలో గెలుస్తారని తెలిసినప్పుడు సీటు రెడ్డి సామాజిక వర్గానికి ఇచ్చి ఓడిపోతారు అని తెలిసినప్పుడు మాత్రం బీసీ సామాజిక వర్గానికి చెందిన గంజి చిరంజీకి ఇచ్చారని, బీసీల మీద జగన్ రెడ్డికి ఉన్న కపట ప్రేమకు ఇదే నిదర్శనమని అన్నారు. భవిష్య త్తుకు గ్యారెంటీతో వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డిని ప్రజలు చిత్తుగా ఓడించి ఇంటికి పంపడం కూడా గ్యారెంటీ అని తెలియజేశారు.

వైసీపీ అరాచక పాలనలో అభివృద్ధి శూన్యం

- గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న వైసీపీ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి గారు జగన్ సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణంలోని 9వ వార్డు, 10వ వార్డులలో పర్యటించిన అశోక్ రెడ్డి వార్డుల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీ జనసేన ల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు మహిళలకు వివరించారు. అనంతరం వార్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మొదటి రోజు నుండే దోపిడీ పాలన చేస్తున్నాడన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో ఎంతో అభివృద్ధి చేశానని, త్రాగునీటి సమస్యను పరిష్కరించానని, సిమెంట్ రోడ్లు, పెన్షన్లు, షాదీఖానా అభివృద్ధికి నిధులు మంజూరు చేశానని, తెలుగుదేశం అధికారంలోకి రాగానే గిద్దలూరు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, మీకు ఏ సమస్య వచ్చిన మీ ముందు ఉంటానని, ఎల్లవేళలా మీకు అందుబాటులో స్థానికంగా ఉంటానని, రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆశీస్సులతో తెలుగుదేశం అభ్యర్థిగా గెలుపొంది మీ ఇంటి బిడ్డగా నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మాజీ కౌన్సిలర్ సయ్యద్ రహమత్ బీ, ప్రధాన కార్యదర్శి పందీటి రజినిబాబు స్థానిక నాయకులు షేక్ ఖాదర్ వలి, షేక్ మహమ్మద్ రఫీ, లియాకత్ అలీ, సుండీ వెంకట రమణ, పగడాల రమణ, తోట కొండల్ రావు, మార్కెట్ బాషా, మహమ్మద్ జానీ, బీసీ నాయకులు కుసుమాల మహానంది యాదవ్, మండ్ల శ్రీనివాసులు, వేములపాటి చంటి, ప్రసాద్, సతీష్ వర్మ, పిడతల రవితేజ, గిద్దలూరు మధు, అశోక్ నాయక్, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో మహిళలకు రక్షణేది

- టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షురాలు రావుల పద్మజ, సెక్రటరీ బీరం అరుణరెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు : వైసీపీ ప్రభుత్వ పాలనలో మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఘటనల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. విస్తీర్ణంలోనూ, జనాభాలోనూ మనకంటే పెద్దదైన మహారాష్ట్ర రెండో స్థానంలో ఉండగా.. ఏపీలో అక్కడి కంటే ఎక్కువగా ఈ నేరాలు చోటు చేసుకున్నాయని టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్ష కార్యదర్శులు రావుల పద్మజ, బీరం అరుణా రెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఐపీసీలోని సెక్షన్ 509 కిందకు వచ్చే ఈ తరహా నేరాలు గతేడాది దేశవ్యాప్తంగా 8,972 నమోదు కాగా వాటిలో 3,145 (35.05 శాతం) ఏపీలోనే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందన్నారు. జాతీయ స్థాయిలో ఈ నేరాల రేటు 1.3 శాతం కాగా.. ఏపీలో ఏకంగా 11.9 శాతంగా ఉంది. అంతేకాదు వ్యభిచారం కోసం మహిళల అక్రమ రవాణా అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల జాబితాలో ఏపీ మూడో స్థానంలో ఉంది. జాతీయ నేర గణాంక సంస్థ (ఎన్సీ ఆర్బీ) సోమవారం విడుదల చేసిన వార్షిక నేర నివేదిక-2022 ఈ వివరాలు వెల్లడించిందన్నారు. ఆ గణాంకాలు విశ్లేషిస్తే మన రాష్ట్రంలోని దారుణ పరిస్థితులు కళ్లకు కడుతున్నాయి. మహిళలపై నేరాలు రేటు జాతీయ స్థాయిలో 66.4 శాతం ఉండగా.. ఏపీలో మాత్రం 96.2 శాతం ఉందన్నారు.

గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండల సమైక్య సేవకుల నిర్వహణలో "డిసెంబర్ 13 బుధవారం సాయంత్రము 6:00 గంటలకు జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరుగనున్న గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్‌కి దోర్నాల మండల మరియు పరిసర గ్రామాలలో ఉన్న ప్రజలందరు పాల్గొనాలని పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సింగా.రాజేష్ తెలియజేశారు. ముఖ్య అతిథులుగా ఆంధ్ర రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ మరియు మండల నాయకులు పాల్గొనుచున్నారు. కావున దోర్నాల మండలములోని ప్రజలందరు మరియు క్రైస్తవులు పాల్గొని దైవ దీవెనలను పొందగలరని హృదయ పూర్వకమైన ఆహ్వన మును తెలియజేయుచున్నాము. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ గంటా రమణారెడ్డి, దోర్నాల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ డి రసూల్, పాస్టర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు యలకపాటి ఇశ్రాయేలు, రికార్డు రైటర్ పూర్ణకంటి.జేమ్స్, సింగా.ఏసన్న, యలకపాటి ప్రేమన్న, జడ్డా నాగయ్య, యలకపాటి రాజు పాల్గొనడం జరిగింది.

అంగన్వాడీ డిమాండ్లను పరిష్కరించాలి

- ఐటీయూసీ, సీఐటీయూ జిల్లా నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మె ప్రారంభమైంది. ఈ సందర్భంగా దోర్నాల, పెద్దారవీడు మండలాల్లోని అంగన్వాడీ సెంటర్లను మూసి వేసి అంగన్వాడీ టీచర్లు ఆయాలు పెద్ద సంఖ్యలో పెద్దదోర్నాల పట్టణంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ, ఏఐటీయూసీ, నాయకులు, సీపీఐ నాయకులు, దగ్గుపాటి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను తమ ప్రతిష్ట కోసం ఎన్నికల్లో ఓట్ల లబ్ధికోసం ప్రవేశపెడు తున్న వాటిని అమలులో కీలకంగా వ్యవహరిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు, నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని, వెంటనే అంగన్వాడీల న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరం నుండి అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికులు ఎవరైనా ఉన్నారు అంటే వారు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలేను అని అన్నారు. సుప్రీంకోర్టు సైతం కనీస వేతనం 26వేల రూపాయలు ఉండాలని అనేక సందర్భాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించినా కూడా పెడచెవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ఆర్ఎస్ పేరుతో, యాపుల పేరుతో రోజుకు 16 గంటలు అంగన్వాడీ కార్యకర్తలతో పని చేయించుకుంటూ శ్రమదోపిడికి పాల్పడుతున్నారని, వెంటనే కనీస వేతనం 26,000 అమలు చేయాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని, అంగన్వాడీ సెంటర్లకు అందజేసే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూలో నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి దోర్నాల ప్రాజెక్టు నాయకులు ఎస్కే ముంతాజ్, ఎ.సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, మేరీ, సుజాత పార్వతి, ఆదిలక్ష్మి, వై సుబ్బమ్మ భాగ్యలక్ష్మి ఉమా, శ్రీలత హెల్పర్స్ నాయకురాలు బిబి, అమల, కుమారి, విశ్రాంతమ్మ, డి సుబ్బమ్మ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు మరియు సిపిఎం నాయకులు జి దావీదు సిపిఐ నాయకులు తిరుమలయ్య, విశ్వరూపచారి పాలొన్నారు.

అయ్యప్ప స్వాములకు ఉచిత అన్నదానం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం పంచాయతీ నందు పాపిరెడ్డి పల్లె రామాలయం దేవాలయం నందు మాల వేసిన అయ్యప్ప స్వాములు మాలదారులకు రిటైర్డ్ ఉపాధ్యాయులు మరియు టీడీపీ నాయకులు చీకటి వెంకటసుబ్బయ్య తన సొంత నిధులతో అయ్యప్ప భక్తులకు ఉచితంగా మధ్యాహ్నం భిక్ష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదంలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య,గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, ఆకుపాటి వెంకట్రావు, పాల్గొన్నారు.

మాజీ మంత్రి బాలినేని పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కొమరోలు : మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఎంపీపీ కామూరి అమూల్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో బాలినేని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలకు కేక్ పంచిపెట్టారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

25న నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

- ఏపీ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్‌డి సర్థార్ పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనెల 25 నుండి జరిగే నిరవధిక సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయండని ఏపీ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్‌డి సర్థార్ ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు గవర్న మెంట్ జనరల్ హాస్పిటల్ ఏజిల్ గ్రూప్ వారి కాంట్రాక్ట్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది, పెస్ట్ కాంట్రాక్టు సిబ్బంది గత రెండున్నర సంవత్సరాల కాలం నుండి పనిచేస్తున్నారన్నారు. వేతనాలు కాంట్రాక్టర్ చట ప్రకారం ప్రతి నెల 7వ తేదీ లోగా చెల్లించాల్సి వుంటుందన్నారు. అయితే కాంట్రాక్టర్ రెండు, మూడునెలలకు ఒకసారి జీతాలు చెల్లిస్తున్నందున కార్మికులు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈనెల 12న సంబంధిత అధికారులకు సమ్మె నోటీసు ఇవ్వటం జరిగిందన్నారు. కాంట్రా క్టర్, రిమ్స్ సూపరిండెంట్ స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా బాలినేని జన్మదిన వేడుకలు

- బాలినేనికి శుభాకాంక్షలు చెప్పిన ఎంపీ మాగుంట, మంత్రి ఆదిమూలపు, పలువురు ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు
- ఒంగోలుకు భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు
- ఒంగోలులోనే కాకుండా పలు ప్రాంతాలలో సేవ కార్యక్రమాలు, అన్నదానం

బాలినేనికి కేక్ తినిపిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

గజమాలతో బాలినేనిని సత్కరిస్తున్న వైసీపీ శ్రేణులు

బాలినేని దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీ మాగుంట

విశాలాంధ్ర- ఒంగోలు : రాష్ట్ర మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని వైసిపి శ్రేణుల నడుమ కేక్ కట్ చేశారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, కరణం బలరాం, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు దగ్గర మేయర్ గంగాధర్ సుజాత, వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, తిరు మల తిరుపతి దేవస్థానం పాలకమండలి డైరెక్టర్ సిద్దా సుధీర్ బాబు, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ బన్నీ, మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొమ్మూరి కనకారావు, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, పాలపర్తి డేవిడ్ రాజ్, వైసీపీ యువ నాయకులు బాలినేని ప్రణీత్‌రెడ్డి, కుటుంబ సభ్యులు బాలినేనికి జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన కేకులు తీసుకువచ్చి బాలినేని చేత కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు బాలినేని, ఆయన సతీమణికి పూల మాలలు వేసి, శాలువాలు కప్పి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వీఐపీ రోడ్డు ప్రాంతం వైసీపీ శ్రేణులతో కిక్కిరిసింది.

పలు సేవా కార్యక్రమాలు :

బాలినేని యూత్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గోలి తిరుపతిరావు ఆధ్వర్యంలో వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి రక్తదానం శిబిరం, స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విశ్వ సేవిక వృద్ధాశ్రమంలో ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ రమాదేవి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ నిర్వహించారు. మాతా శిశు వైద్యశా లలో డైరెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఒంగోలు నగర రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బధిరుల పాఠశాలలో కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. 44వ డివిజన్ కార్పొరేటర్ గోపిరెడ్డి గోపాలరెడ్డి ఆధ్వర్యంలో మారుతి నగర్ రెండవ లైన్ లోని ప్రసన్నాం జనేయ స్వామి గుడి వద్ద అన్నదానం నిర్వహిం చారు. గోస్ హాస్పిటల్ వద్ద గల బీసీ బాలికల హాస్టల్‌లో వైసీపీ నాయ కులు బత్తుల కాశమ్మ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం అన్నదానం నిర్వహించారు. ఒంగోలు నగర పాలక సంస్థ కార్పొరేటర్లు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కోటి మాదిగ

విశాలాంధ్ర-సింగరాయకొండ : ఒంగోలులో క్యాంప్ ఆఫీస్ నందు మంగళవారం పురపాలక శాఖ మంత్రి వైసీపీ కొండేపి నియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాదిగ సింగరాయకొండ ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు రావినూతల వెంకటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ పొనుగోటి ఉదయ్ కుమార్ మాదిగ మరియు ఎం ఇ ఎఫ్ నాయకులు రావినూతల అభిషేక్ మాదిగ బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : కేంద్ర సంఘాల పిలుపు మేరకు ఏడవ వేతన కమిటీలో అమలుకానీ అంశంపై తపాలా శాఖ ఉన్నతాధికారుల చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారు. అందుకు నిరసనగా తమ సమస్యలు పరిష్కరించేందుకు ఈనెల 17వ తారీఖున సమ్మె నోటీస్ ఇవ్వడం జరుగుతుందని తపాల ఉద్యోగులు తెలిపారు. పలు డిమాండ్లతో వారు సమ్మె నోటీసు ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎమ్మెస్సార్ విద్యార్థులు

విశాలాంధ్ర-కనిగిరి : జాతీయ స్థాయి కోకో పోటీలకు కనిగిరి ఎమ్మెస్సార్ కళాశాల విద్యార్థినిలు ఎంపికైనారు. వీరు ఈ నెల 13 నుండి 17 వరకు మహారాష్ట్రలోని పంచవటిలో జరిగే 67వ జాతీయ స్థాయి అండర్ 19 ఖో-ఖో పోటీలలో ఆంధ్రప్రదేశ్ బాలికలు జట్టు తరపున ఆడనున్నారు. కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎం.సఖియా, టి.సుస్మిత, ప్రథమ సంవత్సరం చదువుతున్న బి.శ్రీజ జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో ఆడనున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ టీ.వెంకటరెడ్డి పిడి బి. కాశీ విశ్వనాథరెడ్డి, ప్రకాశం జిల్లా డి ఐ ఈ ఓ శ్రీనివాసరావు, ఆర్ఐఓ సైమన్ విక్టర్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం.ఆదినారాయణ, రాష్ట్ర ఖో - ఖో సంఘం కార్యదర్శి ఎం.సీతారాంరెడ్డి, ఎమ్మెస్సార్ ట్రస్ట్ అడ్వైజర్ డి.కృష్ణారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ టి.వెంకట రెడ్డి ,పిడి బీ. కాశీ విశ్వనాధ రెడ్డి, కళాశాల సిబ్బంది క్రీడాకారులను అభినందించారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-కొమరోలు : కోమరోలు పంచాయతీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొనేని వేంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమరోలు గ్రామంలో బుధవారం సాయంత్రం 5 గంటలకు బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌బిరెడ్డి గ్రామంలో పర్యటించి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మొదటి విడతగా ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోని ప్రజలకు వివరించనున్నారు. తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామపంచాయతీ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

యర్రగొండపాలెం ఎస్సై, సీఐలను అరెస్టు చేయాలి

- మోజెస్ కుటుంబానికి 25 లక్షలు ఎక్స్‌గేషియా ప్రకటించాలి
- దళిత నేత నీలం డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్‌లో పోలీస్ చిత్రహింసలకు గురై పెట్రోల్ పోసుకొని బలవన్మరణం పొందిన నాగిపోగు మోజెస్ మరణానికి కారణమైన యర్రగొండపాలెం ఎస్సై రాజేష్, సీఐ మారుతి కృష్ణలను ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ఐపీసీ 306 ప్రకారం అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఒంగోలులోని హెచ్‌సీఎం సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు జిల్లా అధ్య క్షుడు దారా అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో నీలం మాట్లాడుతూ యర్రగొండ పాలెం పోలీస్ స్టేషన్‌లో మాదిగ యువకుడు మోజేష్‌ను కౌన్సిలింగ్ పేరుతో పోలీస్‌స్టేషన్‌కు పిలిచి చిత్రహింసలు పెట్టి కొడుకు కోసం వచ్చిన పాస్టర్ తండ్రి యోహాన్‌ను అవమానించి వేధించటంతో మోజెస్ ఈనెల 6వ తేదీన యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకొని నిప్పంటించు కున్నడన్నారు. పోలీస్ అధికారులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మోజెస్‌ను గుంటూరు ప్రైవేట్ ఆస్ప త్రిలో చికిత్స కొరకు చేర్పించారన్నారు. మోజెస్ కుటుంబాన్ని ప్రలోభపరిచి పోలీస్ అధికారులు తమకు అనుకూలంగా స్టేట్‌మెంట్ రాయించుకున్నట్లు తెలుస్తుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మోజేస్ వద్ద మరణ వాంగ్మూలం అందుబాటులో ఉన్న మెజిస్ట్రేట్‌ను పిలిపించి చట్ట ప్రకారం తీసుకో వాల్సిందన్నారు. పోలీస్ స్టేషన్‌లో మాదిగ యువకుడు పోలీసు వేధింపులతో ఆత్మహత్య ప్రయత్నం చేస్తే ఎస్సీ ఎస్టీ యాక్ట్ చైర్మన్, కలెక్టర్ దినేష్ కుమార్ మార్కాపురం సబ్ కలెక్టర్‌చే విచారణ కూడా జరిపించలేదన్నారు. తదనంతరం ఒంగోలు క్యాంపు కార్యాలయంలో ఉన్న మంత్రి ఆదిమూలపు సురేష్‌ని కలిసి మోజెస్ పోలీస్ వేధింపుల వలన ఆత్మహత్య చేసుకున్న ఘటనపై సీబీ సీఐడీ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే మోజెస్ కుటుంబానికి 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కొమ్ము స్రుజన్ మాదిగ చప్పిడి వెంగళరావు దారా అంజయ్య కాకుమాని రవి కలిసి డిమాండ్ చేశారు.